ప్రజాశక్తి

శనివారం 5 అక్టోబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

మరో 14 వేల పెండింగ్ ఖాతాల్లో పరిహారం జమ : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : వరద ప్రభావిత ప్రాంతాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పరిహారానికి సంబంధించి బ్యాంకు ఖాతాల్లో సమస్యల వల్ల పెండింగ్‌లో ఉన్న 18 వేల కుటుంబాలకుగాను 4 వేల కుటుంబాలు ఇప్పటికే ఖాతాలను సరిచేసుకోవడం వల్ల పరిహారం అందిందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మిగిలిన 14 వేల కుటుంబాలకు సంబంధించి ఖాతాలను సచివాలయ కార్యదర్శుల ద్వారా ప్రభుత్వమే పరిష్కరించిందని, వీరికి రెండు రోజుల్లో పరిహారం అందుతుందని తెలిపారు. ఖాతా మనుగడలో లేకపోవడం, మరణించిన, మైనర్ల పేర్లతో ఖాతాలు ఉండడం తదితర కారణాలవల్ల 14 వేల కుటుంబాలకు పరిహారం అందజేయడంలో ఇబ్బంది ఎదురైనట్లు గుర్తించామని తెలిపారు. వాటిని 179 సచివాలయాలకు చెందిన కార్యదర్శులు ఆయా కుటుంబాలను సంప్రదించి సరిచేసినట్లు తెలిపారు. అలాగే పరిహారం కోసం కలెక్టరేట్లో సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.

ఉచిత ఇసుక హామీని అమలు చేయండి

- సిపిఎం ధర్నాల్లో నేతల డిమాండ్
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా నిరసనలు

టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని, ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలవ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఇసుకను అందరికీ అందుబాటులోకి తేవాలని నేతలు డిమాండ్ చేశారు. ఇసుక కొరత వల్ల కార్మికుల జీవనం అస్తవ్యస్తమైందని, పనులు లేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

(వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ఖరీఫ్ ధాన్యం విక్రయంలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : ఖరీఫ్ ధాన్యం విక్రయించడంలో ఇబ్బందులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ 77020 03571 ఏర్పాటు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు. జిల్లాలో రైతులు ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం విక్రయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా పరిష్కరించడానికి జిల్లా మేనేజర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌లో ఇద్దరు సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఫిర్యాదులు, స్వీకరిస్తారని తెలిపారు.

వృద్ధాశ్రమ మహిళలకు దుర్గమ్మ దర్శనం చేయించిన పోలీసు సేవాదళ్

ప్రజాశక్తి - విజయవాడ : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా వద్ధాశ్రమంలోని మహిళలకు పోలీస్ సేవాదల్ సిబ్బందితో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు దుర్గమ్మ దర్శనం చేయించారు. వద్ధ మహిళలను కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా దుర్గమ్మ దర్శనం చేయించాలనే సదుద్దేశంతో ఆశ్రమం వద్దకు వాహనాలు పంపి వారిని గుడిపైకి తీసుకువచ్చి పోలీస్ సేవాధల్ సిబ్బందితో దర్శనం చేయించారు. దర్శనం కల్పించిన పోలీస్ కమిషనర్‌కు, ఆలయ అధికారులకు వృద్ధ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల సేవలను అభినందించారు. అనంతరం దుర్గగుడి పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను సిపి పర్యవేక్షించారు.

అమరావతి గ్రీవెన్స్ డేలో పాల్గొనండి

ఎపి సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ప్రవీణ్

ప్రజాశక్తి - విజయవాడ : రాజధాని అమరావతి ప్రాంతంలోని రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి గ్రీవెన్స్ డేను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాని ఎపి సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. శుక్రవారం తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు విశేషంగా పాల్గొని వారి సమస్యలను తమకు విన్నవించుకున్నారని తెలిపారు. సిఆర్‌డిఎలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అధిక శాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. స్థానికంగా కొందరు రైతులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించగా, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.విశ్వేశ్వరనాయుడు, కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాస్ నాయక్, జి.భీమారావు, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అండ్ సర్వే ఎస్.రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ ప్రశాంతంగా టెట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం తెలుగు, ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్స్ విభాగంలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో 18,906 మందికిగాను 16,430 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. హాజరు శాతం 86గా నమోదైందని తెలిపారు. ఉదయం 37 సెంటర్లలో జరిగిన స్కూల్ అసిస్టెంట్స్ తెలుగు ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 5,940 మందికిగాను 5,053 మంది హాజరయ్యారు. హాజరు శాతం 85.07గా నమోదైంది. అలాగే మధ్యాహ్నం 65 సెంటర్లలో జరిగిన స్కూల్ అసిస్టెంట్స్ ఇంగ్లీష్ పరీక్షలకు 12,960 మందికిగాను 11377 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. 87.78 శాతంగా హాజరు నమోదైంది. ఉపాధ్యాయ అర్హత పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. శనివారం ఇంగ్లీషు, హిందీ స్కూల్ అసిస్టెంట్స్ ఉపాధ్యాయులకు అర్హత పరీక్షలు జరగనున్నాయని ఎపి టెట్ కన్వీనర్ ఎం.వి.కష్ణ రెడ్డి తెలిపారు.

19 మంది వాహనచోదకులకు జరిమానా

ప్రజాశక్తి – విజయవాడ : 5వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 19 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు 8 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, 11 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

క్యూలైన్ల వద్దకే వెళ్లి తాగునీరివ్వండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : క్యూ లైన్లో ఉన్న దుర్గమ్మ సందర్శకుల వద్దకే ఎన్నిసార్లయినా వెళ్లి తాగునీటి ప్యాకెట్లను అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి దసరా ఉత్సవాల విధుల్లో ఉన్న ఫీల్డ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధ్యానచంద్ర అధికారులతో మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఎవరికి కేటాయించిన పాయింట్లలో వారు కచ్చితంగా ఉంటూ విధులను పర్యవేక్షించాలన్నారు. తాగునీటి పాయింట్ల వద్ద ఎప్పటికప్పుడు స్టాక్‌ను పెంచుకుంటూ ప్రతిగంటకూ నివేదిక పంపాలని ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా చేస్తూ వ్యర్థాలు ఎక్కడ పేరుకుపోయాయో చూసుకోవాలని, డ్రోన్ల ద్వారా పరిశీలిస్తున్న వ్యర్థాల పాయింట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తుండాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.

CHANGE OF SUR NAME

I, Najima Taj Attar Syed (old name) Flat No.FF8, Bhavani Towers, Near Kondaveedu Acadamy, Bhavanipuram, vijayawada, NTR District ,Andhra Pradesh My Name has been changed to **Shaik Najima Taj (New name)** .Hereafter my name is known as **Shaik Najima Taj.**

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
O.S. No. 2348 OF 2023

Between:
1. Smt. Zarina Begum, W/o. Mojahed Hussain.
2. Smt. Nargis, W/o. Mir Zulphikhar Ali. ... Plaintiffs

AND

Pathapati Nayudu, S/o. Balaiah Naidu, Proprietor of M/s. Heaveny Interio [kitchen] Range of products, Hindu, aged bout 47 years, Door No. 40-1-79A, 1st floor, Block No.5, M.G.Road, beside Hotel Krishna Margaaya, near N.T.R. CIRCLE, Patamata, Vijayawada-7, NTR Dist, A.P.
Pathapati Naidu, S/o. Balaiah Naidu, Hindu, aged about 47 yrs, residing at D.No. 4-15-115, 8th lane, Amaravathi Road, Bharat peta, Gunturu, Guntur Dist, A.P. .... Defendant

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తము ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నం దున ఈ ప్రకటన ద్వారా మీరు ది.12-11-2024న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

వాయిదా తేదీ: 12-11-2024
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
జెఆర్‌కె శర్మ, జెవి ప్రసాద్, జెఎల్ఎస్ నారాయణ, అడ్వకేట్స్
డోర్ నెం.41-20/1-53/2, గుంటూరు వారి వీధి, కృష్ణలంక, విజయవాడ - 520 013.
సెల్: 9440157354, 9440696216, 9951366599

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.374/2023 in O.S.785/2015

Between:
Sri Bandi Mahesh ...Petitioner/Plaintiff
And:
M/s. Gruhajyothi Buildings & Estates Pvt. Ltd., Rep. by its M.D.& others ...Respondents/Defendants

NOTICE

To,
R-4: Sri Janga Ram Bhupal Reddy,
S/o. Pakir Reddy,Hindu,
aged about 50 years,
R/at D.No.24-28/13-8-21B,
2nd lane, Punnayya Colony,
Satyanarayanapuram,
Vijayawada Town, Krishna District.

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A.374/2023, under Order 1 Rules10(2) of r/w Sec.151 of CPC to add you and another as necessary parties to the suit proceedings and the said matter is stands posted to **24-10-2024** for your appearance. Hence, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-10-2024** at **10:30 A.M** in the above mentioned Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
B.V. SATYANARAYANA,
Advocate
Visakhapatnam,
Cell: 9866045759.

CHANGE OF SURNAME

I, Naga Lakshmi chintala, W/o. Eswara rama koti reddy Chintala (old name) D.NO.76-14-230/A, Desa vari street, Teachers colony, Bhavanipuram, vijayawada, NTR District ,Andhra Pradesh My Name has been changed to **Karna Naga Lakshmi , W/o. Chintala Eswara rama koti reddy (New name)** .Hereafter my name is known as **Karna Naga Lakshmi , W/o.Chintala Eswara rama koti reddy.**

పాస్‌పోర్టు పోయినది

ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి నివాసి అయిన దేవినేని అమరేంద్ర ప్రసాద్ S/o. నాగేశ్వరరావు. అను నేను ఈనెల 30వ తేదీన ద్విచక్ర వాహనంపై గుంటుపల్లి నుండి మైలవరం రావటం జరిగింది. మైలవరం పంచాయతీ కార్యాలయం వద్ద బైక్ ను ఆపి టీ తాగుతున్నాను. బైక్ పై ఉన్న బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు తీసుకువెళ్లారు. ఎంత వెతికినా బ్యాగుదొరకలేదు. ఆ బ్యాగులో A1418922 నంబర్ గల పాస్పోర్టు ఉంది. ఎవరికైనా దొరికిన యెడల ఈ చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
దేవినేని అమరేంద్ర ప్రసాద్, S/o నాగేశ్వరరావు,
ఇంటి నెంబరు..6-91/1, గణేష్ నగర్,
గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం మండలం,
ఎన్టీఆర్ జిల్లా. సెల్ నెంబర్. 7993443059.

ప్రకటన
మహారాజశ్రీ 6వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టు, మచిలీపట్నం
ఐ.ఎ. 69/2023 ఇన్ ఓ.యస్. 19/2016

బిట్వీన్:
పెదమల్లు లక్ష్మి
పెదమల్లు నారాయణ .... వాదులు/ పిటీషనర్లు
మరియు
మెండూరి సూర్య ప్రకాశరావు, మరియు 63 మంది .... ప్రతివాదులు / రెస్పాండెంట్లు

సదరు పై కోర్టులో వాదులు ప్రతివాదులపై దావా షెడ్యూలు ఆస్తికి గాను హక్కు డిక్లరేషన్ కోరుచూ పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. ది. 13-9-2023న ఎక్స్‌పార్టీగా డిస్మిస్ అయినందున సదరు దావాను రెస్టోరు చేయుటకు గాను పై కోర్టులో ఐ.ఎ. 69/2023 పిటీషన్ దాఖలు చేయగా సదరు కోర్టువారు సదరు పిటీషన్‌లో 16వ రెస్పాండెంటు (ప్రతివాది) అయిన శ్రీ మెండూరి బెనర్జీరావు తండ్రి : నరసింహారావు, బంటుమిల్లి గ్రామ వాస్తవ్యులకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తిరస్కరిస్తూ కోర్టుకు హాజరు కానందున సదరు కోర్టువారు ఉత్తర్వులు ప్రకారం శ్రీ మెండూరి బెనర్జీరావు, తండ్రి నరసింహారావు గారు ది. 29-10-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు సదరు పై కోర్టునందు హాజరు అయి మీ ఆక్షేపనలు తెలియపరచని యెడల మీ పరోక్షమందు విచారించబడునని తెలియపరచడమైనది.

వెలివెల రాంప్రసాద్,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్ / వాది

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్‌ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 760.21 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 80088 12798

నోటీసు
మహారాజశ్రీ విజయవాడ ఏడవ అదనపు జిల్లా బద్ధ కోర్టులో
ఓ.యస్.నెం. 209/2017

1. భీమవరపు శివ నాగేశ్వర రెడ్డి
2. భీమవరపు శ్రీదేవి ....వాదులు

మరియు

1. ఉప్పలపాటి బొగేశ్వర రావు (డైడ్)
2. పటమట శ్రీకాంత్ బాబు
3. పటమట వినయ్ కిరణ్
4. ఉప్పలపాటి సుశీల దేవి
5. కొమ్మినేని అరుణకుమారి
6. చెరుకూరి ఊర్మిళ రాణి
7. దొప్పనపూడి భారతి ... ప్రతివాదులు

టు,
ప్రతివాది నెం.7
దొప్పనపూడి గిరిజా రాణి, హిందూ, వయస్సు 33 సం.లు, డోర్ నెం. 9-187, కంకిపాడు గ్రామం, కృష్ణాజిల్లా, ఆంధ్ర ప్రదేశ్,

పైన పేర్కొన్న గౌరవనీయులైన కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం తెలియజేయునది ఏమనగా పై ప్రతివాది నెం. 7 హాజరు నిమిత్తం గౌరవనీయులైన కోర్టు వారు ది. 21-10-2024నకు వాయిదా వేసియున్నారు. కావున ప్రతివాది నెం. 7 పై తేదిన ఉదయం గం. 10.30 లకు వ్యక్తిగతంగా కాని, న్యాయవాది ద్వారా కాని, ఏజంట్ ల ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా కోరటమైనది. లేని యెడల గౌరవనీయులైన కోర్టు వారు తదుపరి చర్యలు గై కొనుదురని తెలియజేయటమైనది.

విజయవాడ
ది.04-10-2024
// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము //

ఇట్లు
వాదుల తరపు న్యాయవాది
బొమ్మారెడ్డి శ్రీరంగా రత్నాకర్ రెడ్డి

పబ్లిక్ అప్పీల్

మేము, నూకల బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వే నెం 206/1B2, 206/1B3, 206/1C, 206/1D, 206/1E, 207/1, 207, 208/1A, 208/1C, 208/4A, 208/4B, 208/5, 208/6, 210/4, 210/5, 210/6, 210/6B, 210/7B, 210/8, 210 /9, 210/10B, 210/11, 210/12B, 210/12C, 211/1A, 211/1B, 211/1C, 211/1D, 211/2, 211/3, 211/4A, 211/4B , 211/4C, 211/4D, 211/5, 212/3A, 212/4A1, 212/4A2, 212/4A3, 212/5, 212/6, 212/7A, 212/7B, 223/3B /1, 231/2, 231/3, 231/4 & 231/6 గురజాడ గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద 9 MW కోజెనరేషన్ పవర్ ప్లాంట్‌తో పాటు 300 KLPD ఇథనాల్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాము. దీని కోసం పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ పర్యావరణ క్లియరెన్స్ వైడ్ ఆర్డర్ నెం. : IA-J-11011/487/2022-IA-II(I) తేదీ: 27-12-2022. క్లియరెన్స్ లెటర్ కాపీలు MOEF & CC/ ఆంధ్రప్రదేశ్ పర్యావరణ పరిరక్షణ బోర్డు వద్ద అందుబాటులో ఉన్నాయి.

నూకల బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్
డోర్ నెం. 61-9/4-15, జిఎఫ్-1, ఎ.బి.ప్లాజా, స్యూ బ్రిడ్జ్, పూర్ణచంద్రరావు నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY
(AUTONOMOUS)
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Amrita Sai Nagar, Paritala, Kanchikacherla (MD), NTR (Dt.)
Web: www.amritasai.org.in; Mail: asist@amritasai.org.in
Toll Free 1800 1212 369, 9948230222, 9490797539
NBA (Tier-1) Accredited – CSE, ECE, EEE

ICET -2024 SPOT/CAT-B ADMISSIONS

There are few vacancies for Institutional Spot Admissions for the year 2024-25.

Candidates who have not taken admission so far and desirous for admission in MBA, MBA (Health care and Hospital management) and MCA courses, have to attend the institutional spot admissions at 10:00 AM on 07/10/2024 i.e, Monday in the college with all the original certificates. Seats will be allotted as per the norms of the Convener A.P-ICET-2024 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.

Date:02/10/2024

Sd/-
Secretary & Correspondent

చల్లపల్లి ఎంపిడిఓగా వెంకటరమణ బాధ్యతలు

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండల నూతన ఎంపీడీఓగా డాక్టర్ అనగాని వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె గుడివాడ నుంచి బదిలీపై చల్లపల్లి రాగా, చల్లపల్లి ఎంపీడీవో చినరాట్నాలు విస్సన్నపేటకు బదిలీపై వెళ్లారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు: మూడు మండలాలకు సరిహద్దు కావడంతో రొయ్యూరు నుంచి రాత్రిళ్ల అడ్డగోలుగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ట్రాక్టర్లలో ఇసుక తోలకం.3 చోడవరం నుంచి కూడా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. కంకిపాడు, గన్నవరం, జంక్షన్ వంటి ప్రాంతాలకు ఇసుక రవాణా చేస్తున్నారు. ట్రాక్టర్‌కు రూ. 6 వేల నుంచి 9 వేల వరకు వసూలు చేస్తున్నారు. రెండు రోజులకు ఒకసారి 40 ట్రాక్టర్లలో ఇసుకను ఎగుమతి చేస్తున్నారు. కంకిపాడు మండలంలోని మద్దూరులో శుక్రవారం తెల్లవారుజామున ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ప్రభుత్వ హామీల అమలుకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 2వ తేదీ మచిలీపట్నంలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం టేకప్ చేస్తుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుకు, కళాశాల పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ పరిధిలో జూనియర్ , డిగ్రీ కళాశాలలు, ఓరియంటల్ హై స్కూల్, బీఈడీ, ఐటిఐ, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, గతంలోనే రాష్ట్ర దేవాదాయ శాఖ పరిపాలన పర్యవేక్షణలోనికి తీసుకువచ్చారని, ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కళాశాల కరస్పాండెంట్ కుటుంబరావు, ప్రిన్సిపాల్ మురళీమోహన్ కలెక్టర్కు వివరించగా, బైలాస్ తో సహా సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మచిలీపట్నంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మచిలీపట్నంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కలెక్టర్ మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఆరా తీశారు.బందరు పోర్టు పనులు ఇప్పటివరకు చేపట్టినవి, చేపట్టవలసిన పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో ఆరా తీశారు. పోర్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ మండలం దొండపాడులో రూ.42 లక్షల నిధులతో 11 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపనలు చేశారు.

శుక్రవారం గుడివాడ మండలం దొండపాడు గ్రామంలో ఎమ్మెల్యే రాము ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.42.75 లక్షలతో గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 11 సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొండపాడు గ్రామ ప్రధాన రహదారి అభివద్ధికి రూ.40 లక్షల నిధులు కూడా మంజూరైనట్లు తెలిపారు. తొలుత దొండపాడులో ప్రజావేదిక ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.వై.విష్ణుప్రసాద్, సర్పంచ్ చోరగుడి సురేఖ, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-కంకిపాడు

మండలంలోని మద్దూరులో ఆటోడ్రైవర్ గుమ్మడి శివ శేష పవన్ కుమార్ (41) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అద్దె ఆటోను నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న పవన్‌కుమార్ ఆర్థికక బాధలు ఎక్కువ కావడంతో మనస్తాపానికి గురై కలుపుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉంగుటూరు

దహన సంస్కారాలకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆర్థిక సహాయం అందజేశారు. బాపులపాడు గ్రామంలోని ఇందిరానగర్‌లో తాపీ కార్మికుడు కొండ నాగరాజు (35) అనారోగ్యం కారణంగా గురువారం మరణించాడు. దహన సంస్కారాలకు డబ్బులు లేక కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు నూలు నరసింహారావు, కాకాని బాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంకట్రావు స్పందించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రజల మన్ననలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు కామేపల్లి

ప్రజాశక్తి-గుడివాడ: ప్రజల మన్ననలు పొంది వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కమిటి సభ్యులు కామేపల్లి తులసిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక కిన్నెర కాంప్లెక్స్‌లో నూతనంగా గుడివాడలో ఏర్పాటు చేస్తున్న సాయి ప్రోపర్టీస్ ప్రాజెక్స్ లిమిటెడ్ సర్వీస్ సెంటర్‌ను తులసిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం పెంపకంలో ఏకైక అగ్రగామి సంస్థ సాయి ప్రోపర్టీస్ అన్నారు. గుడివాడలో నూతనంగా స్థాపించిన సర్వీస్ సెంటర్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ జనరల్ మేనేజర్ లంకపల్లి రాజా, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు బూసి ప్రకాష్, షేక్ ఇబ్రహీం, నిమ్మగడ్డ సాయి, మాజీ ఎంపీటీసీ లంకపల్లి పురుషోత్తంబాబు తదితరులు పాల్గొన్నారు.

సాయి ప్రోపర్టీస్ ప్రాజెక్ట్సును ప్రారంభిస్తున్న తులసిబాబు

పశువులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో లయన్స్ సభ్యులు బొప్పన శ్రీ వెంకటేశ్వరరావు, లయన్ పెన్నేరు ప్రభాకరరావు ఆర్థిక వితరణతో పశువైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 75 పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి పదివేల రూపాయల విలువ గల మందులు ఉచితముగా అందజేశారు. పశు వైద్యులు, సిబ్బంది, వైద్య సేవలు అందించగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ వైపీసీ ప్రసాద్, క్లబ్ సభ్యులు పరంధామయ్య, జె మోహనరావు, బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు: గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం హనుమాన్ జంక్షన్‌లో పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ జర్నలిస్టు అట్లూరి రాజశేఖర్, కమ్మవారి ఐక్య సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ రిక్షా కార్మికులకు, అనాథ పిల్లలకు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగం శ్రీధర్, పొట్లూరి బెన్నర్జీ, అక్కినేని గోకుల్, చలమలశెట్టి శ్రీనివాసరావు, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, రామకృష్ణ, జర్నలిస్టు ధనియాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసికి నష్టం కలిగించే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎల్ఐసికి నష్టం చేసే యాజమాన్య నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు మచిలీపట్నం సిబి 683 బ్రాంచ్, డివిజన్ ఆఫీస్ ప్రధాన ద్వారం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించిన ఐసిఇయు డివిజన్ కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ యాజమాన్యం తీసుకొన్న నిర్ణయాలు అన్ని ఇటు ఎల్ఐసి ఏజెంట్లకు, ఆలాగే సంస్థకు చాలా నష్టము వాటిల్లుతుందన్నారు. ఎల్ఐసి డివిజన్ ఉపాధ్యక్షులు కె.రాజారావు మాట్లాడుతూ ఎల్ఐసి ఆర్థిక బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఏజెంట్లపై యాజమాన్యం భారం మోపడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కె ఉదయలక్ష్మి, బ్రాంచ్ సెక్రటరీ పి.భాస్కరరావు, ఉపాధ్యక్షులు ఆర్.మురహరిరెడ్డి, కెఆర్‌కె గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఉషారామ కళాశాలకు జాతీయ అవార్డులు

ప్రజాశక్తి-ఉంగుటూరు: తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయి అవార్డులు లభించినట్లు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ సుందర రామబ్రహ్మం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయి అవార్డులు రావడం

సంతోషంగా ఉందని అన్నారు. కళాశాలలో విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రతిభ కనబరుస్తున్న సంస్థగా జాతీయ స్థాయిలో గుర్తింపు రావడానికి వివిధ విభాగాల్లో పూర్తి స్థాయిలో నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, దానికి అందిపుచ్చుకుని ముందుకు సాగడానికి కృషి చేస్తున్న విద్యార్థులే కారణం అని ఈ అవార్డులు రావడం ద్వారా మా కళాశాల యాజమాన్యంపై మరింత బాధ్యత పెరిగిందని దానికి అనుగుణంగా మా విద్యార్థులు మరింతగా నైపుణ్యాభివద్ధి సాధించే విధంగా తర్ఫీదు చేస్తామని అన్నారు. ఈ పురస్కారం పార్లర్ యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఎడ్యుకేషన్ డాక్టర్ సుభాష్ సత్కార్, ఛైర్మన్ ఆఫ్ ఎఐసిటిఇ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రొఫెసర్ టి జి సీతారాం, ప్రెసిడెంట్ ఆఫ్ సౌత్ ఏషియన్ ప్రొఫెసర్ క్రిష్టియన్ అర్వాల్ ఎఐ, సిసిఓ ఎఐసిటిఇ డాక్టర్ చంద్రశేఖర్ బుద్ధా, ఫౌండర్ అండ్ ఎడ్యుస్కిల్ డాక్టర్ సుబజిత్ జగదీష్ చేతులమీదుగా ఈ అవార్డులను అందుకున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా కొండలమ్మ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలోని కొండలమ్మ దేవస్థానంలో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రులలో భాగంగా శుక్రవారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో కొండలమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. రెండో రోజు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం సహస్రనామ కుంకుమార్చన వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భజన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సాయంకాలార్చన, ఊంజల్ సేవ, పంచహారతులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం నాట్యమయూరి బాల అవార్డ్ గ్రహీత పాదర్తి సిస్టర్స్ యశస్వినీ, దివ్యశ్రీ కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది.

ఎస్‌పికి ఆహ్వానం

జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావును కొండలమ్మ దేవస్థాన ఈవో ఎ.కొండలరావు ఉత్సవాలకు ఆహ్వానించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనను గురువారం రాత్రి ఇఒ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 12 వరకు జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



గన్నవరం: బాపులపాడు మండలం వీరవల్లి షిరిడి సాయిబాబా ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాయత్రి దేవి రూపంలో అమ్మవారు యాత్రికులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోడేబోయిన బాబి, రావి ఈశ్వర్, రజిని, తవ్వ మోహిని, లంక పద్మశ్రీ, ఇండిగోల రజిని, కొనకళ్ల అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానములో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీగజలక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. కార్యనిర్వాహణాధికారి గోపాలరావు నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీగా అమ్మవారిని అలంకరించారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మ వారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు, యాత్రికులు పాల్గొన్నారు.

ఎస్‌పికి ప్రసాదం అందజేస్తున్న కొండలమ్మ దేవస్థానం ఇఒ

మాట్లాడుతున్న ఎంపి కేశినేని శివనాథ్

సామాన్యుల దర్శనాలకే ప్రాధాన్యత

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో సామాన్యుల దర్శనానికే ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. దసరా ఉత్సవాలు రెండో రోజు శుక్రవారం శ్రీ గాయత్రీదేవి అలంకారంలో దుర్గమ్మను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్‌లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆర్థిక దిగ్బంధనంలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంపద సృష్టి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెడుతున్న ప్రతి కార్యక్రమానికి విజయవంతం కావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. ఇంద్రకీలాద్రి పర్వతంపై దేవాదాయ శాఖ యాత్రికుల కోసం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని అధికార పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు కూడా ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చెందిన రాష్ట్రంగా రూపొందాలని కోరుకున్నట్లు తెలిపారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటాన్ని ఎంపి సి.ఎం.రమేష్‌కు అందజేశారు. గాయత్రి దేవి అలంకరణతో ఉన్న దుర్గమ్మను గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి రాష్ట అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు.

అఖిలాండేశ్వరి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - వీరులపాడు : మండల పరిధిలోని జుజ్జూరు గ్రామంలో సర్వజ్ఞపీఠంలో యోగి నరేంద్రానంద స్వామీజీ ఆధ్వర్యంలో అఖిలాండేశ్వరి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విజయ భూమా నందగిరి స్వామి పాల్గొన్నారు. మహిళలు, యాత్రికులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం

రెండో రోజు పెరిగిన సందర్శకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ దసరా మహోత్సవాలు రెండో రోజు శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. రెండో రోజు శుక్రవారం తెల్లవారుజాము 4 గంటల నుంచే దుర్గమ్మను దర్శించుకునేందుకు దేవాలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే శుక్రవారం కావటంతో యాత్రికుల పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం కంటే సాయంత్రం యాత్రికుల సంఖ్య పెరిగింది. . జిల్లా కలెక్టర్ డా. సజన, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు మార్గనిర్దేశంతో సెక్టార్ల వారీగా ప్రత్యేక బందాలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవలందిస్తున్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు కూడా యాత్రికులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు. మొదటి రోజు కంటే రెండో రోజు శుక్రవారం గాయత్రీదేవిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఇక 5, 6 తేదీలు శని, ఆదివారాలు సెలవు దినాలు కావటంతో భారీ సంఖ్యలో యాత్రికులు తరలివస్తారని దేవస్థానం అధికారులు అంచనాలు వేస్తున్నారు. రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికుల క్యూలైను కూడా రద్దీగానే కనిపించింది. అయితే పోలీసులు ఓవరాక్షన్ ప్రదర్శిస్తూనే ఉన్నారు. గన్నవరం శాసనసభ్యులు అమ్మవారి దర్శనానికి వచ్చిన నేపథ్యంలో ఆయన గర్భగుడిలోకి వెళ్ళి దర్శనం చేసుకునే సమయంలో ఆయన గన్‌మెన్‌ను అక్కడే విధుల్లో ఉన్న ఎడిసిపి అడ్డుకున్న ఘటన చోటుచేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఇఒ కెఎస్.రామారావు దేవాలయంలో యాత్రికుల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు: గాయత్రీ దేవి అవతారంలో దుర్గమ్మ యాత్రికులకు దర్శనం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), అమలాపురం ఎంపి జి.ఎం. హరీష్, ఎంపి సి.ఎం రమేష్, రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం అనంతరం ప్రసాదం, అమ్మవారి చిత్రపటాలు అందజేశారు.

టిక్కెట్ల ఆదాయం రూ.38,22,105 : దర్శనం టిక్కెట్లు, ప్రసాదాల అమ్మకం, కుంకుమ పూజలకు సంబంధించి మొత్తం రూ.38,22,105లు ఆదాయం లభించింది. రూ. 500 టిక్కెట్లు 3,017కు గాను రూ.15,08,500లు, రూ.300ల టిక్కెట్లు 1577కు గాను రూ.4,73,100లు, రూ. 100ల టిక్కెట్లు 3724కు గానూ రూ.3,72,400లు, లడ్డూ ప్రసాదం ఒకటి

రూ.15ల చొప్పున 12425 లడ్డూలకు రూ.1,86,375లు, ఆరు లడ్డూల ప్రసాదం ప్యాక్ రూ.100ల చొప్పున 10503 లడ్డూలకు రూ.10,50,300లు, పరోక్ష ప్రత్యేక కుంకుమార్చనకు రూ.3వేలు చొప్పున నాలుగు టిక్కెట్లకు రూ,12వేలు కుంకుమార్చన (సరస్వతి అలంకరణ) రూ.5వేలు చొప్పున మూడు టిక్కెట్లకు గానూ రూ.15 వేలు పరోక్ష ప్రత్యేక చండీహోమం రూ.4వేలు చొప్పున ఎనిమిది టిక్కెట్లకు గానూ రూ. 32,000 పరోక్ష ప్రత్యేక శ్రీచక్ర నవార్చన రూ.3వేలు చొప్పున 27 టిక్కెట్లకు గానూ రూ.81వేలు, ఫొటోలు, క్యాలెండర్స్‌కు రూ.3,190లు, కేశఖండన టిక్కెట్ రూ. 40ల చొప్పున 2206 టిక్కెట్లకు గానూ రూ.88,240లు ఆదాయం సమకూరింది. దీంతో మొత్తం రూ. 38,22,105లు ఆదాయం వచ్చినట్లు దుర్గగుడి అధికారులు ప్రటకన ద్వారా తెలిపారు.

నేడు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ

దసరా ఉత్సవాలు మూడో రోజు 5వ తేదీ రోజు శనివారం అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ యాత్రికులకు దర్శనమివ్వనున్నారు.

రెడ్డిగూడెం ఎంపిడిఒగా టికెవి రమణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టికెవి.రమణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపిడిఒగా పని చేస్తున్న విష్ణుప్రసాద్ గుడివాడకు బదిలీ అయ్యారు. మండవల్లిలో ఎంపిడిఒగా పనిచేస్తున్న టికెవి రమణ రెడ్డిగూడెం ఎంపిడిఒగా బదిలీపై వచ్చారు. టికెవి రమణ గతంలో రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పని చేశారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు 3వ రోజు శుక్రవారం విధుల బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమ నిధికి ఐదు ఒకాలత్‌ల నిబంధన సరైది కాదని, సెంట్రల్ గవర్నమెంట్ అడ్వకేట్ అమెండ్మెంట్ యాక్ట్ 2014ను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, జె శ్రీనివాసరావు, జి శ్రీనివాస్ గౌడ్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని మునగచర్ల, ఐతవరంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ. 20 లక్షలచొప్పున సిసి రోడ్ల పనులకు ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు.

శ్రీ బాల త్రిపురసుందరీ దేవిగా చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు



సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కళాకారిణికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చిట్టినగర్‌లో వేంచేసివున్న శ్రీ నగరాల మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానంలో దసరా రెండోరోజు శుక్రవారం అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ రోజు ముఖ్య అతిథులుగా కొపురావుపురి ఎన్ఎల్ఎంసి జి.ఎం అండ్ డిప్యూటీ డైరెక్టర్, సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ ఫైనాన్స్ రోహీన్ సిఎ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం మాజీ అధ్యక్ష్యులు బాయన వెంకటరావు కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి ఆలయ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పిసి), గౌరవ అధ్యక్ష్యులు బెవర సూర్యనారాయణ, కార్యవర్గసభ్యులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన ధర్మారావు, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్ కుమార్, గూడేల రామకృష్ణ, పణుకు రామా, తమ్మిన సూర్యకుమారి తదితరులు వీరిరువురికి అలయమర్యాదలతో స్వాగతం పలికి అర్చకులతో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చిట్టినగర్ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుల్ని ఆదుకోవాలి

ఎసిఎల్ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నాలో వై.నరసింహారావు

మాట్లాడుతున్న సిఐటియు కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం ఎసిఎల్ ఆఫీస్ వద్ద కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మచిలీపట్నం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పోరాడి ప్రభుత్వాల మెడలు వంచి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంక్షేమ బోర్డు ద్వారా నిర్మాణ కార్మికులకు యాక్సిడెంట్, సహజ మరణానికి, కార్మికుల పిల్లలకు వివాహాలకు, ప్రసూతి కానుకలకు పరిహారాలు ఇవ్వటం జరిగేదని గత ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల కాలంలో సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వ ఖర్చులకు వాడుకుని కార్మికునికి తీరని అన్యాయం చేసిందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకుంటాము అని హామీ ఇచ్చి వంద రోజులైనా ప్రభుత్వం భవనిర్మాణ కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇసుక దోపిడీని అరికట్టి సరసమైన ధరలకు ఇసుక అందుబాటులోకి తీసుకొస్తామని పేద వాళ్లకు ఉచిత ఇసుక ఇస్తాము అని వాగ్దానం చేశారని గుర్తు చేశారు.కానీ ప్రభుత్వం వచ్చి వంద రోజులు దాటిపోయిన పాత పద్ధతుల్లోనే ఇసుక అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ పేరుతో రాష్ట్రంలో 30 లక్షల భవనిర్మాణ కార్మికుల కుటుంబాలకు వైఎస్ఆర్ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని, అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన 12 14 మెమోని వెంటనే రద్దు చేయాలని, ఉచిత ఇసుక విధానంలో దళారుల జోక్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి గోపాలరావు మాట్లాడుతూ భవన నిర్మాణ దారుల నుండి వన్ పర్సెంట్ సెస్ ద్వారా వసూలు చేసిన నిధి నుండి కార్మికులకు బెనిఫిట్స్ ని అమలు చేయాలని, బిల్డింగ్ మెటీరియల్ రేట్ల ప్రభుత్వ నియంత్రించాలని, మంజూరు చేసిన క్లైములకు పరిహారాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, గత ప్రభుత్వం బోర్డు నుండి తరలించిన 1280 కోట్లు వెంటనే బోర్డుకి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, మాజేటి శ్రీనివాసరావు, కోశాధికారి బి సుబ్రహ్మణ్యం, సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జయరావు, గూడూరు సిఐటియు కార్యదర్శి బాషా, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మచిలీపట్నం నగర అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, కోశాధికారి జె. పౌలు, నగర కమిటీ సభ్యులు కే.వెంకటేశ్వరరావు, నగర రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి వెంకన్న, నుత్యాపీ పని వార్ల సంఘం అధ్యక్షులు ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

వెండి కవచం బహూకరణ

ప్రజాశక్తి-కోడూరు: దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి కోడూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు పోతన ప్రసాద్ కుటుంబ సభ్యులు లక్ష రూపాయల విలువ చేసే వెండి కవచాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బడే ఉమా, కోట రాంబాబు, బడే రామ్మోహనరావు, కోట వెంకటేశ్వరరావు, కోట సుబ్బారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్లమన్నాడులో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వడ్లమన్నాడు రైల్వే స్టేషన్ వద్ద ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ బాలశౌరికి గ్రామస్తులు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. ఈ నెల 5వ తేదీన విజయవాడలో డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీసులో జరిగే జోనల్ మీటింగులో ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. వడ్లమన్నాడు రైల్వే స్టేషన్కు అనుబంధంగా గుడ్లవల్లేరు మండలంలో నాలుగు గ్రామాల ప్రజలు, గూడూరు మండలంలో రెండు గ్రామాల ప్రజలు, పెడన మండలంలో 12 గ్రామాల ప్రజలు ప్రయాణించడానికి అనువుగా ఉందని, అందువల్ల ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపే విధంగా చూడాలని గ్రామ ప్రముఖులు పేన్నేరు ప్రభాకరరావు, వడ్లమన్నాడు గ్రామస్తులు కోరారు.

పట్టు పురుగుల ఔషధాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: సెరీకల్చర్‌కు తమ ప్రభుత్వంలో మంచి రోజులు వస్తాయని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. వెలివోలు గ్రామంలో చల్లపల్లి, ఘంటసాల మండలాల పట్టు పరిశ్రమ వరద బాధిత రైతులకు పట్టు పురుగుల ఔషధాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఏపీ పట్టు పరిశ్రమ సహకారంతో రెయిన్ బో ఆగ్రో వెట్ సిరి టెక్నాలజీస్ ఎండీ బొడిచర్ల వెంకట సుబ్బారాయుడు ఆధ్వర్యంలో సెరీకల్చర్ డిప్యూటీ డైరెక్టర్ దిరిశాల వాణి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ వంద మంది రైతులకు రూ.రెండు వేలు చొప్పున రూ.రెండు లక్షలు విలువైన ఔషధాలు పంపిణీ చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అమలు చేసిన రాయితీలు, ప్రోత్సాహాలను గత వైసీపీ ప్రభుత్వం అమలు చేయక అప్పుల పాలయ్యామని పట్టు పురుగుల పెంపకం దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం పట్టు పురుగుల పెంపకందారులకు మేలు చేసేందుకు త్వరలో విధానం రూపకల్పన చేస్తుందన్నారు. సెరీకల్చరుకు ఉపాధి చట్టాన్ని అనుసంధానం చేయాలనే సూచన ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. సెరీకల్చర్ డిప్యూటీ డైరెక్టర్ దిరిశాల వాణి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పట్టుపురుగుల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వెలివోలు లంక రైతులు ఈసారి పెద్ద షెడ్లు నిర్మించుకోవాలని, మల్బరీ తోటల సాగులో తప్పనిసరిగా గేదెల ఎరువు వినియోగించాలని సూచించారు. ఈ రంగంపై ఆధారపడి ఉన్న రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు అవసరమైతే శాస్త్రవేత్తలతో ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో ఆగ్రో వెట్ సిరి టెక్నాలజీస్ ఎండీ బొడిచర్ల వెంకట సుబ్బారాయుడు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, సర్పంచ్ వేములమడ రజిత, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, చల్లపల్లి, చినకళ్ళేపల్లి సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, గుత్తికొండ రాము, రైతు సంఘం నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, టీడీపీ గ్రామ అధ్యక్షులు మురాల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ద్రాక్షాయణి పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లోనే భవిష్యత్తు : శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

విద్యార్థుల కష్టపడి చదువుకుంటేనే వారి భవిష్యత్ అద్భుతంగా ఉంటుంది అని, చదువుకునే వయసులో వ్యసనాలకు బానిస అయితే అంధకారం అవుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కెయూ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజినీరింగ్ మూడవ సంవత్సరం విద్యార్థులకు ఇటువంటి శిక్షణా తరగతులు ఉపయుక్తమవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కాకినాడ జెఎన్టీయు లో సూపర్ 50, సూపర్ 30 బ్యాచ్‌లు ఎంపిక చేసి శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు. ఇక్కడ కూడా ఆ తరహా కార్యక్రమం నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీన్ ఆచార్య సుందర కష్ణ, శిక్షణా తరగతుల ట్రైనర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు స్ప్రేయర్లు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి: లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి, విఆర్‌కె నగర్ పేద రైతులకు అండగా నిలిచింది. మోపిదేవికి చెందిన నలుగురు రైతులు యండ్రపాటి శ్రీనివాసరావు, కర్రా సుబ్బారావు, తాతా నాగబాబు, తుమ్మా బాబురావులకు బ్యాటరీ స్ప్రేయర్లను అందజేశారు. ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు విలువ కలిగిన స్ప్రేయర్లను శుక్రవారం మోపిదేవి లోని లయన్స్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శివాజీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాయపాటి రాధాకృష్ణ, లయన్స్ క్లబ్ 316 జిల్లా అడిషనల్ క్యాబినెట్ కార్యదర్శి నర్రా సాయిబాబు, సభ్యులు మోపిదేవి వెంకటేశ్వరరావు, తగిరిశ సాంబశివరావు, చిదానంద శాస్త్రి, ముమ్మారెడ్డి వెంకట కృష్ణారావు, కంఠమనేని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన రెవెన్యూ ఉద్యోగులు

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి డిప్యూటీ తహశీల్దార్‌గా శ్రీలత, ఆర్ఐగా ఘంటశాల కృష్ణమోహన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విఆర్ఒలుగా మాజేరుకు పరిశీ కిరణ్, లక్ష్మీపురం-1, 2, 3 తూము శ్రీనివాసరావు, కోట కిరణ్‌కుమార్, జయరామ్, చల్లపల్లి-1, 3, 4 మత్తి గోపాలకృష్ణ, గొల్లపూడి రాజేంద్రకుమార్, ఆమలేశ్వరరావు, వక్కలగడ్డకు ప్రతిమ, ఆముదార్లంక గ్రామానికి పెనుమూడి వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. **గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరు మండల కార్యాలయలంఠ నూతనంగా పలువురు అధికారులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విస్తరణాధికారిగా టి.విజయసారధి, కవుతరం, వేమవరం, కూరాడ గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా ఎ.జయలక్ష్మీ , నాగమల్లేశ్వరరావు, జన్ను ఈశ్వరికుమారి బాధ్యతలు చేపట్టారు.

డ్వామా పీడీగా శివప్రసాద్ బాధ్యతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఎన్‌వి శివప్రసాద్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా పంచాయతీ అధికారిగా చేస్తున్న శివప్రసాద్ యాదవ్ ఇటీవల జరిగిన బదిలీల్లో కృష్ణాజిల్లా డ్వామా పీడీగా నియమితులయ్యారు. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

రెండు వేల మందికి దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: స్వచ్ఛతా హి సేవ లో భాగంగా మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గత వారంలో మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సేకరించిన పాత బట్టలను శుక్రవారం మచిలీపట్టణం లోని నారాయణపురం, రైలుపేట, వైఎస్ఆర్ కాలనీ, ఖాలేఖన్ పేట మంచినీళ్ళ కాలువ మొదలైన ప్రాంతాలలో రోడ్డు పక్కన గుడిసెలలో నివసించే యనాదులకు, పేదవారికి అందజేయడం జరిగింది. దాదాపు 500 మంది పిల్లలు, 1500 మంది ఆడవాళ్లకు, మగవాళ్లకు బట్టలు అందచేయడం జరిగింది.నిత్యం అన్నదానం,వస్త్ర దానం ద్వారా ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోన్న మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ సేవలకు బందరు పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుచున్నారు.ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, సభ్యులు కనకరాజు, రామకృష్ణ మాస్టారు, ప్రసాద్, ఫణి,యేసు, కాసాని రవి, శివరాం, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక కోసం పలుచోట్ల ధర్నాలు

ఇబ్రహీంపట్నంలో ఆందోళన చేస్తున్న డి.వి.కృష్ణ, తదితరులు

ఎ.కొండూరులో వినతిపత్రం ఇస్తూ...

జగ్గయ్యపేటలో...

మైలవరంలో...

ఉచిత ఇసుక వాగ్దానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ అన్ని మండలాల్లో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. అన్ని ఇసుక క్వారీలను తెరిచి కార్మికులను ఉపాధి కల్పించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి - విజయవాడ : ఉచిత ఇసుక హామీని ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని, భవన నిర్మాణ రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ శుక్రవారం విజయవాడ ధర్నా చౌక్‌లో సిపిఎం విజయవాడ నగర కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. "బాబూ ఏదీ ఉచిత ఇసుక, ఎక్కడ ఉచిత ఇసుక' అంటూ ధర్నాలో నినాదాలు చేశారు. ప్లకార్డులు, బ్యానర్లు చేతబట్టి, ఇసుక బస్తాలను, గమేళాల్లో ఇసుకను ప్రదర్శించి వినూత్నంగా నిరసన తెలిపారు. పార్టీ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర నాయకులతోపాటు కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రాము, జి రామన్న, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, బోయి సత్యబాబు, వివిధ ప్రజా, కార్మిక సంఘాల నాయకులు కె.దుర్గారావు, పి.కష్ణ, ఎ.కమల, జి.నటరాజు, ఇవి.నారాయణ, పి.అప్పారావు, వివి.రాజు, ఎస్.సుబ్బారెడ్డి, యల్లారావు, శంకర్ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి స్టేషన్ సెంటర్ వద్ద సిపిఎం కొండపల్లి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డివి.కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణ రంగంలో 36 రకాల వృత్తుల్లో సుమారు లక్షా 50 వేల మంది పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇసుక లేక కొరత వల్ల పనులు లేక కార్మికులు అల్లాడుతున్నారు. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు పునః ప్రారంభించాలని, సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు 13 14 తక్షణమే రద్దుచేసి పెండింగ్ క్లైములు విడుదల చేయాలని కోరారు. ఓ పక్క ఉపాధి లేక కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. జిల్లాలో ఉన్న ఇసుక క్వారీల నన్నిటిని తెరిచి అందరికీ ఇసుక లభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి సిపిఎం టౌన్ కార్యదర్శి ఎం మహేష్ , టౌన్ కమిటీ సభ్యులు ఈ కొండలరావు బేబీ సరోజిని, కొండపల్లి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కృష్ణా రాయలు, ప్రసాద్, పాల్గొన్నారు. **వీరులపాడు :** జుజ్జూరులో తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుక అందించాలని కోరుతూ అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి మండల కమిటీ సభ్యులు సుందర్రావు, రామారావు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు నరసింహారావు, తిరుపతిరావు, పాపారావు, వుసేన్ తేదీతో పాల్గొన్నారు. **వత్సవాయి :** సిపిఎం ఆధ్వర్యంలో మండలం డిప్యూటీ తహశీల్దార్ ఏం.రవికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి టిరమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులకు బి.రాము, కూరపాటి వెంకటేశ్వర్లు, ఏసుపోగు వెంకటరత్నం, కరిసే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** స్థానిక బస్టాండ్ ఎదురు గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, తాపీ వర్కర్స్ యూనియన్ మండల ప్రెసిడెంట్ మర్రిబోయిన పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణ గాంధీ సెంటర్లో ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని సిపిఎం నందిగామ ఆధ్వర్యంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, గోపి నాయక్, వెంకటేశ్వరరావు, నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** సిపిఎం ఆధ్వర్యంలో ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎ.కొండూరు మండలం కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.ఆనందరావు, ఆళ్ళ అమ్మిరెడ్డి, ఎస్.సోములు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ రాముకి అందజేశారు. **జగ్గయ్యపేట :** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ జగ్గయ్యపేట మండల సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఎస్.రామనాథం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కష్ణ, షేక్ గౌస్ మియా, కె వెంకటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు కటకం చిన్న కాశయ్య, కిరణ్, గోపి, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక తహశీ ల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ మాట్లాడారు. అనంతరం వినతి పత్రాన్ని ఆర్ఐ మోహన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, పంతంగి శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నల్లగొర్ల బద్రి, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. **మైలవరం :** సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బోసమ్మ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడారు. సిపిఎం మండల నాయకులు సిహెచ్.సుధాకర్, ఇసాక్, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామ...

విస్సన్నపేట

సుభానీకి ఎఎన్‌యు పిహెచ్‌డి

పలు సంఘాల అభినందనలు

విజయవాడ : పేద కుటుంబం నుంచి ఎదిగి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి 2024 సెప్టెంబర్ నెలలో పిహెచ్‌డి పట్టా పొందిన దూదేకుల మహబూబ్ సుభానిని మధ్యతరగతి ఉద్యోగుల సంఘం, ప్రైవేటు కాంట్రాక్ట్ హై స్కూల్ టీచర్స్ అండ్ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ (సిఐటియు), కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీల తరఫున జి.విజయ ప్రకాష్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ సుభాని 'ప్రైవేట్ అండ్ కార్పొరేట్ స్కూల్ టీచర్స్ సమస్యలు వాటి పరిష్కార మార్గాలు' అన్న సబ్జెక్టుపై పిహెచ్‌డిని గుంటూరు సెయింట్ జోసెఫ్ కాలేజీ అధ్యాపకులు బి.శ్రీలత గైడెన్సీలో పిహెచ్‌డి పట్టా పొందారన్నారు. మహబూబ్ సుభాని అమరావతి వద్ద ధరణికోటలో శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి కాలేజీలో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ చదువుతున్న రోజుల్లో అమరావతి ప్రాంతంలోనూ విద్యార్థి సమస్యలపై చురుకుగా, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)లో పనిచేశారు. ఎంఎ, పిహెచ్‌డి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పట్టా పొందారు. 15 సంవత్సరాలుగా కాంట్రాక్టు లెక్చరర్స్‌గా విజయవాడ నగరంలో పలు కార్పొరేట్ కాలేజీల్లో ఉద్యోగం చేశారు. ఈ ఉద్యోగం చేస్తూనే నగరంలోని కాంట్రాక్ట్ స్కూల్ స్కూలు టీచర్స్, కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్' సిఐటియులో పనిచేశారన్నారు. ప్రస్తుతం సుభాని విజయవాడలోని మారుతి నగర్ గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా ప్రజలకు సేవలందిస్తున్నారు.

అక్రమ మైనింగ్ పై కేసు నమోదు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామం రెవెన్యూ పరిధిలోని అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను, జెసిబిని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐబి రామ్మోహనరావు తెలిపారు. మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జరిపే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేటలో ప్రజా దర్బార్ ప్రజా వేదిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజల నుంచి ప్రజావినతులు స్వీకరించారు. మొత్తం 114 అర్జీలను ప్రజలనుండి స్వీకరించారు.

కియా మోటార్స్ కార్నివాల్ లిమోసిన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఆటోమొబైల్ రంగం తీరుతెన్నులను తన 2.0 నూతన విధానంతో ముందుకు వస్తున్నట్టు కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గ్యాంగులీ చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు.వాహనంలో డిజైన్, సాంకేతికతను పెంపొందించడంపై కియా 2.0 దృష్టి కేంద్రీకరించిందన్నారు. ఇది ఆటోమొబైల్ పరిశ్రమలో మార్పునకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. దీనికోసం కియా సంస్థ ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను ప్రారంభించిందన్నారు. కియా టూ పాయింట్ ఓ అనేది కియా నవీకరించబడిన కనెక్టెడ్ కార్ ప్లాట్‌ఫామ్ అని, ఇది అనేక కొత్త వినూత్నతలకు తలుపులు తెరిచిందన్నారు. ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను వరుసగా తదుపరి స్థాయి కియా కనెక్ట్ 2.0తో భారతదేశ చలనశీలతను అనుభవించడాన్ని విప్లవాత్మకంగా మార్చడాన్ని 2.0 ట్రాన్స్ ఫార్మేషన్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ 9 అండ్ కార్నివాల్ లిమోసిన్‌లలో పునర్నిర్వచించబడిన భవిష్యత్ సౌందర్యం, విలాసం సమతుల్యతతో బోల్డ్ ప్రోగ్రెసివ్ డిజైన్‌ను కియా డిజైన్ 2.0 ప్రదర్శిస్తుందన్నారు. ఈవీ9 కార్నివాల్ లిమోసిన్‌లో 20 బలమైన భద్రతా ఫీచర్లతో యాక్టివ్ పాసివ్ భద్రతను కియా మెరుగుపరుస్తుందన్నారు.

గ్రీకో రోమన్ అండర్ - 19 బాలుర ఛాంప్ నెల్లూరు

అండర్ -17 విభాగంలో సత్తా చాటిన విశాఖపట్నం రెజలర్స్

82 కేజీల విభాగంలో కృష్ణా రెజ్లర్ రిహాన్‌కు బంగారు పతకం

విజయవాడ రూరల్ : 68వ స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో అండర్ - 19 బాలుర గ్రీకో రోమన్ చాంపియన్‌షిప్‌ను ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా కైవసం చేసుకుంది. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక అశోక్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న పోటీల్లో మొత్తం 10 కేటగిరిలలో నెల్లూరు జిల్లా జట్టు ఆరు బంగారు పతకాలు, మూడు రజత పతకాలను సాధించింది. అండర్ -17 బాలుర విభాగంలో విశాఖపట్నం రెజలర్స్ సత్తా చాటారు. పలు రకాల వెయిట్ కేటగిరిలలో ఆ జిల్లాకు చెందిన క్రీడాకారులు బంగారు పతకాలను సాధించారు. ఆతిథ్య ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన ఎస్‌కె.రిహాన్ కృష్ణాజిల్లాకు ప్రాతినిధ్యం వహించి 82 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. 130 కేజీల విభాగంలో కృష్ణాజిల్లాకు చెందిన జి.చరణ్ తేజ కాంస్య పతకం సాధించాడు. మూడు రోజులపాటు జరగనన్న ఈ టోర్నమెంట్‌లో రెండో రోజైన శుక్రవారం పోటీలు హోరాహోరీగా సాగాయి. అండర్ -17, 19 బాలుర గ్రీకో రోమన్ పోటీలు ముగియగా, మిగిలిన అండర్ 14, 19 ఫ్రీస్టైల్ విభాగంలో బాలుర, బాలికల పోటీలు సెమీ ఫైనల్, ఫైనల్స్‌కు చేరాయి. ఈ పోటీలు శనివారంతో ముగియనున్నట్లు కార్యదర్శులు విజయ వర్మ, శ్రీలత తెలిపారు.

ఉచిత ఇసుక కోసం ఆందోళనలు

ఉంగుటూరులో...

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని, ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణాజిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఇసుక కొరత వల్ల జీవనం అస్తవ్యస్తమైందని, పనులు లేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఇసుక విషయంలో అవినీతిని అరికట్టి, అందరికీ అందుబాటులోకి తేవాలి సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోనేరు సెంటర్లో సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఇసుక కొరత వల్ల రాష్ట్రంలో 30 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల జీవనం అస్తవ్యస్తమైందని, పనులు లేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి బిల్డింగ్ కార్మికులకు ఎన్నికల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, సీనియర్ నాయకులు కొడాలి శర్మ, నగర కమిటీ సభ్యులు టి చంద్రపాల్, ఎండి యూనస్, పరసా లక్ష్మి, ఐద్వా నగర కార్యదర్శి కొడాలి సుజాత, బూర భవాని తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** కూచిపూడి సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, మండల సభ్యులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, సిఐటియు మండల నాయకులు ఏనుగు శ్రీనివాసరావు (కొండ), కాకి రాజశేఖర్ పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్‌లకు భవన నిర్మాణ కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, బళ్లా వెంకటేశ్వరరావు, నంద్యాల ప్రభు, కలపాల దానయ్య,. సీనియర్ నాయకులు వసంతరావు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రామకృష్ణ, చల్లపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు నెయిసు నాగేశ్వరరావు, బొందలపాటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్ అన్నారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఉయ్యూరు ప్రెసిడెంట్ సిద్ధినేని ప్రసాద్, బుడ మస్తాన్, వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** సిపిఎం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ప్లంబర్స్ యూనియన్, కాంక్రీట్ ముఠాల ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు కురాడ డౌన్, వార్పు రోడ్లలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల బాధ్యులు బివి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** ఉంగుటూరు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిల్లి రాజారావు, వెన్నూతల గ్రామ సర్పంచ్ తెల్లాకుల వెంకట రామ్మోహనరావు, సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాతంగి సంతోష్ కుమార్, షేక్ సుభాని, పి రవి, కె వెంకటేశ్వరరావు, అనీల్ పాల్గొన్నారు. బాపులపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాపులపాడు మండల కార్యదర్శి బేత శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చింతా రాఘవయ్య, సిహెచ్ సూరిబాబు, వడ్డి గిరిధర్, సిపిఎం మండల నాయకులు తోట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, నాయకులు ఎస్.సాంబశివరావు, ఉదయ్‌భాస్కర్, రాంబాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లిలో దుర్గ మహల్ సెంటర్, మార్కెట్ యార్డ్ సెంటర్ దగ్గర నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పరుచూరి ధనశ్రీ, గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ గోష్, బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** వీరంకిలాకు సెంటర్ వద్ద కార్మికులు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జహీరుద్దీన్‌ఖాన్, నాగేశ్వరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు :** కంకిపాడు సెంటర్‌లో బిల్డింగ్ అడ్డా వద్ద నిరసన తెలిపారు. సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వక్కలగడ్డ శివశంకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దసాని మాధవరావు, చిన్నకొండయ్య, మాల్యాద్రి, వరాలు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పోరంకి సెంటర్లో ఇసుకను కిలోలుగా అమ్ముతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్, పెనమలూరు తహశీల్దార్ గోపాలకృష్ణలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశీం, మస్తాన్ వలి, అమరయ్య శాస్త్రి, పోతులూరి శ్రీనివాసరావు, పండమని శ్రీనివాసరావు, పుసులూరి పాతాళలక్ష్మి, పుసులూరి లక్ష్మీనారాయణ, పెదపూడి శ్రీనివాసరావు, మాదు నాగేశ్వరరావు, ఈసం సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గుడివాడ పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, సిహెచ్ శివ నాగమల్లేశ్వరరావు, పీ రజిని, సిహెచ్ రాంబాబు, సిహెచ్ నాగరాజు, పి వీరమ్మ, ఏ వెంకటేశ్వర్లు, ఎల్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎలూరు రోడ్డులోని మాగంటి అంకినీడు చౌక్‌లో ధర్నా నిర్వహించారు. **పామర్రు:** పామర్రులో రెండు చోట్ల నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కన్వీనర్ గంగాధరప్రసాద్, వేము పెదబాబు, ముళ్లపూడి విల్సన్, కాటూరు నాగభూషణం, రాజు, ఏసుపాదం పాల్గొన్నారు.

కంకిపాడులో...

పెనమలూరులో ఇసుకను కిలోల చొప్పున అమ్ముతూ నిరసన తెలుపుతున్న సిపి ఎం నాయకులు

చల్లపల్లిలో...

విద్యుత్ కోతలపై గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండలంలోని నాయుడుపేట గ్రామస్తులు శుక్రవారం రాత్రి కోడూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. పది రోజుల నుంచి రాత్రి వేళలో గ్రామంలో విద్యుత్ కోత విధిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. సమస్యను చెప్పుకునేందుకు సబ్ స్టేషన్ వద్దకు వస్తే అధికారులు ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారే గాని సమస్యను మాత్రం పరిష్కారం ఉండడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఏసీలు వాడకం ఎక్కువ అవ్వడం వల్ల ట్రాన్స్ఫార్మర్ వద్ద సమస్య ఏర్పడుతుందని చెప్తున్నారు కానీ ఆ సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని లబోదిబోమంటున్నారు. పగలంతా పని చేసుకుని వచ్చి రాత్రి వేళల్లో ఇంటి వద్ద కరెంటు లేకపోతే దోమలు బెడదతో అల్లాడుతున్నామని నాయుడుపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమ సమస్య పరిష్కరించేంతవరకు మెయిన్ రోడ్డు పై జరుగుతున్న ఆందోళన ఆపేది లేదని నాయుడుపేట గ్రామస్తులు చెబుతున్నారు. చివరకు పోలీసు అధికారులు సర్ది చెప్పి సమస్యను విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు.

అధికారుల గైర్హాజరుపై ఎంపిటిసిల ఆగ్రహం

- బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిషత్ సమావేశాలకు వివిధ శాఖల అధికారులు తరచూ గైరాజరవడంపై పలువురు ఎంపీటీసీ సభ్యులు ు నిరసన వ్యక్తం చేయడంతో పాటు వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరవడం ద్వారా అభివృద్ధి సమాచారాన్ని అందజేయవలసి ఉంటుందని ఎంపీపీ తుంగల సమితి దేవి తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికార పక్షానికి చెందిన ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు మాత్రమే హాజరు కాగా ఒక్క మహిళ ఎంపీటీసీ సభ్యురాలు కూడా హాజరు కాకపోవడం విశేషం. సర్పంచులు కూడా ఇరువురు మాత్రమే హాజరయ్యారు. దీనితో సమావేశం అరకొరగా నిర్వహించినట్లు అయింది. ఒక దశలో జనసేన పార్టీ సభ్యుల మధ్యనే సిసి రోడ్ల నిర్మాణంపై వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుండి బదిలీపై వెళ్లిన సూపరిండెంట్ అతావుల్లా, సీనియర్ అసిస్టెంట్ వి శశి కుమార్, జూనియర్ అసిస్టెంట్ గోపీ, రామచంద్రపురం కార్యదర్శి బండే శేషగిరిరావు, పంచాయతీరాజ్ ఏఈ ఎన్ వాసుదేవరావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం మరియాదేవి, డిప్యూటీ తాసిల్దార్ మండలి, వైస్ ఎంపీపీలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్ పాల్గొన్నారు.

జిఒ నెంబర్ 110ని అమలు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా యునివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ వేతనాలకు సంబంధించి 2022లో విడుదలైన జిఒ నెంబర్ 110 అమలు పరచాలని కోరుతూ శుక్రవారం కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కష్ణా యునివర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా తమ వేతనాలకు సంబంధించి జిఒ ప్రకారం పూర్తి స్థాయిలో అమలు పరచాలని కోరుతూ కష్ణా యునివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అర్ శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు.ఆమేరకు సానుకులంగా స్పందించిన ఉపకులపతి తక్షణం అమలుచేయాలని యునివర్సిటీ అధికారులను అధికారులను అధేసించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,నాయకులు డాక్టర్ తిరుమలరావు, డా నాగేశ్వరరావు, డా ప్రభాకర్, డా సురేష్‌బాబు, డా హనుమంతరావు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఇటీవల కృష్ణా నదికి సంభవించిన వరదల వల్ల నష్టపోయిన అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ వసుమట్ల రేగులంక పల్లెపాలెం గ్రామాలకు చెందిన బాధితులకు తిరువూరు ఐసిఏ కంపెనీ ప్రతినిధి కమ్మిలి తారక రామారావు పర్యవేక్షణలో 550 మంది బాధితులకు దుప్పట్లు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బి అనిత, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, తారకమస్తాన్, నరసింహారావు, డి.మణిచంద్ పాల్గొన్నారు.

బోర్ల మరమ్మతుకు పరిహారం చెల్లించాలి

కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: వరదల కారణంగా నీటమునిగి పాడైపోయిన రైతుల బోర్లకు మరమ్మతులు చేసుకునేందుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆంధ్ర ప్రదేశ్ కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కౌలురైతు సంఘం నాయకులు మండలంలో వరద ప్రభావం వల్ల నీట మునిగిన సొసైటీ లంకల గ్రామాల్లో పర్యటించారు. తీవ్ర వరదల వల్ల జరిగిన నష్టాన్ని రైతుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన కృష్ణానది వరదల్లో వేలాది ఎకరాల్లో పంట మునిగిపోవడమే కాకుండా వ్యవసాయ మోటర్లు, పంపుసెట్లు , ఆయిల్ ఇంజన్లు, ట్రాక్టర్లు పూర్తిగా పాడైపోయాయని తెలిపారు. అనేక భూముల్లో నేటికీ ఇసుక నాలుగు అడుగులు ఎత్తులో మేట వేయడంతో వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ సాగుకు అననుకూలంగా తయారైనాయి. ఎన్యుమరేషన్ తప్పులతడకగా మారిందని, పూర్తిస్థాయిలో అందరికీ న్యాయం జరగలేదని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటివరకు నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయలేదన్నారు. వ్యవసాయ పంపుసెట్ల మరమ్మతుకు రూ.5 వేల నుంచి 10 వేల వరకు ఖర్చవుతుందని రైతులు ఆందోళన పడుతున్నారని అన్నారు. మోటార్ల రిపేరు వెంటనే పూర్తి చేయకపోతే తదుపరి వ్యవసాయ పనులు చేయటం సాధ్యం కాదని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ పంపు సెట్లు రిపేర్ చేయడానికి నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శివనాగేంద్ర, రైతు నాయకులు కొండలు, చాగంటిపాడు సొసైటీ నాయకులు డేవిడ్, భాస్కరరావు, నాగేశ్వరరావు, శ్రీను, కళ్లంవారిపాలెం సొసైటీ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోటార్లను పరిశీలిస్తున్న హరిబాబు

మల్టీమీడియా గ్రాఫిక్ డిజైనింగ్‌పై వర్క్ షాప్

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో బికాం, బిబిఎ, లాజిస్టిక్స్ విద్యార్థులకు శుక్రవారం మల్టీమీడియా గ్రాఫిక్ డిజైనింగ్‌పై ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు చదువుతో పాటు అదనపు స్కిల్స్ కూడా నేర్చుకోవాలన్నారు. ఎం.ఎఫ్ ఇన్‌స్టిట్యూట్ మైలవరం నిర్వాహకులు వి.క్రాంతి కుమార్ ఫోటోషాప్, డిటిపి వర్క్, పేజ్ మేకర్, గ్రాఫిక్ డిజైన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, కామర్స్, ఎకనామిక్స్ విభాగాధిపతులు ఎం.శ్రీనివాసరావు, ఎస్కే కరీముల్లా, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్లలో తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టిన 60 అపార్ట్‌మెంట్లను ఉమ్మడి కృష్ణాజిల్లా టౌన్ ప్లానింగ్ డిటి.రామకృష్ణ శుక్రవారం తనిఖీలు చేశారు. పట్టణంలో అనుమతులకు మించి నిర్మాణం చేపట్టిన అపార్ట్మెంట్లను కొలతలు టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా టౌన్ ప్లానింగ్ డిటి రామకృష్ణ మాట్లాడుతూ నందిగామలో 60 అపార్ట్‌మెంట్లను కొలతలు సేకరించామని పూర్తిస్థాయి రిపోర్టును రాజమండ్రి టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్‌కు పంపుతామని ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఆర్‌డిఓ బాలకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన కె.బాలకృష్ణ నందిగామ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ సబ్ బ్రాంచ్ చైర్మన్ – పారేపల్లి సాయిబాబు సెక్రటరీ, పటాపంచల రామారావు శుక్రవారం కలిశారు. బొకే,శాలువా తో సత్కరించారు.రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ శాఖ రాబోయే రోజుల్లో చేయు సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

మైలవరం ఎంపిడిఓగా అనురాధ

ప్రజాశక్తి : మైలవరం : మైలవరం ఎంపిఓగా పి.అనురాధ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా జి.కొండూరు నుండి మైలవరం వచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అనురాధకు శుభాకాంక్షలు తెలిపారు.

బలమైన పునాదులే విజయానికి నాంది

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యువ పారిశ్రామికవేత్తలు తమ వ్యాపార, వాణిజ్య రంగాల్లో బలమైన పునాదులను ఏర్పరచుకొని ముందుకు సాగినప్పుడు అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటారని తులసీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ తులసీ రామచంద్రప్రభు అన్నారు. కాకరపర్తి భావనారాయణ పీజీ కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో మీట్ ది సీఈవో కార్యక్రమంలో భాగగా తులసీ రామచంద్రప్రభుతో ముఖాముఖీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు, ఉద్యోగులు, సరఫరాదారులు, బ్యాంకర్లు నాలుగు ప్రధాన వాటదారులతో ఏ వ్యాపారమైనా విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రారంభంలో ఎవరూ ఎవరికీ అండగా ఉండరన్నారు. శ్రమించటం, ప్రతిభకు పదును పెట్టడం, సృజనాత్మకంగా ముందుకు వెళ్లినప్పుడు మాత్రమే విజయాలు

హాజరైన విద్యార్థినీ విద్యార్థులు (పక్కన) మాట్లాడుతున్న తులసీ రామచంద్ర ప్రభు

సొంతమవుతాయన్నారు. హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ సుమారు 16 చిన్న, మధ్యతరహా పరిశ్రమలను నడుపుతూ ఏడాదికి నాలుగు వందల కోట్ల టర్నోవర్ చేస్తున్న రామచంద్రప్రభు జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీజి కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, ఎంబీఏ విభాగాధిపతి ఏ రవికిరణ్ యుజీ కామర్స్ విభాగాధిపతి ఎస్ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో టెట్

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఎపి టెట్ తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగింది. ఈ పరీక్షా కేంద్రానికి 150 మంది అభ్యర్థులను కేటాయించగా అక్టోబర్ 21 వరకు రోజుకు రెండు సెక్షన్లలో ఆన్లైన్లో పరీక్షలు జరుగుతాయని చీఫ్ సూపరింటెండెంట్ ఆర్.నాగేంద్రబాబు తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. శుక్రవారం ఉదయం జరిగిన పేపర్ 2ఏ తెలుగు పరీక్షకు 96 మంది, మధ్యాహ్నం పేపర్ 2ఏ ఇంగ్లీష్ 150 మందికి గానూ 124 హాజరవగా 2 సెషన్లలో 80 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. పరీక్షల పరిశీలకులుగా ఎస్.ఎన్.రాజు వ్యవహరించారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

డిటిసి మోహన్‌ను కలిసిన ఉద్యోగుల సంఘం నాయకులు

విజయవాడ : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా కొత్త ప్రణాళికలతో పని చేస్తామని జిల్లా డిటిసిగా బాధ్యతలు చేపట్టిన ఎ.మోహన్ అన్నారు. స్థానిక బందర్ రోడ్డులోని డిటిసి కార్యాలయంలో శుక్రవారం జిల్లా డిటిసిగా ఎ.మోహన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిటిసి మోహన్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తామని ప్రమాద రహిత జిల్లాగా ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఆయనను ఎపి రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

సిపిఎం పోరాటాల ఫలితమే చెత్త పన్ను రద్దు

50వ డివిజన్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : చెత్త పన్నుకు వ్యతిరేకంగా సిపిఎం సుదీర్ఘ కాలం ప్రజలను చైతన్య పరుస్తూ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం చెత్త పన్నును రద్దు చేసిందని, ఇది ప్రజా విజయమని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... రాష్ట్ర సిఎం చంద్రబాబు ప్రకటించిన చెత్త పన్ను రద్దు అంశాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆదేశాలను రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వం పట్టణ, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేపట్టినందుకు ప్రత్యేకంగా యూజర్ ఛార్జీ పేరుతో చెత్త పన్ను విధించిందని పేర్కొన్నారు. పన్నులు వేసి పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపిందన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో నగరంలో పలురూపాల్లో ఆందోళన, పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. నగర ప్రజలను చైతన్య పరుస్తూ, నగరపాలక సంస్థ కౌన్సిల్ లోపల, వెలుపుల కూడా చెత్త పన్ను వసూలు విధానాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రస్థాయిలో చేసిన ఆందోళన, పోరాట కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.

అగ్రస్థానంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 99.35 శాతం క్లెయిమ్ సెటిల్మెంట్ చేసి అగ్రస్థానంలో ఉన్నట్లు సంస్థ ఆపరేటింగ్ ఆఫీసర్ అమిష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది దేశంలోని అన్ని జీవిత బీమా కంపెనీలలో అత్యధికం అని ముఖ్యంగా, సగటు క్లెయిమ్ సెటిల్మెంట్ సమయం కేవలం 1.2 రోజులుగా వుందని, ఈ కాలంలో కంపెనీ సెటిల్ చేసిన డెత్ క్లెయిమ్ల మొత్తం విలువ రూ. 381.24 5.ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ తెలిపారు. 'లైఫ్ ఇన్సూరెన్స్ అనేది సంపాదిస్తున్న సభ్యుడు లోకాన్ని వదిలి పోయినప్పుడు కుటుంబానికి ఆర్థిక భద్రతను అందించే ఉత్పత్తి అన్నారు. అందువల్ల, మేము ప్రతి క్లెయిమ్‌ను అత్యంత జాగ్రత్తగా, వేగంగా ప్రాసెస్ చేస్తామని అన్నారు. వ్యక్తిగత డెత్ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 99.35 శాతం కలిగి ఉన్నామనీ తెలిపారు. నాన్– ఇన్వెస్టిగేటివ్ డెత్ క్లెయిము సెటిల్మెంట్ చేయడానికి తీసుకున్న సగటు సమయం కేవలం 1.2 రోజులు అన్నారు. పరిశ్రమలో అత్యుత్తమమైన వాటిలో కూడా మా క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో అత్యుత్తమమైనదన్నారు. మొత్తం రూ. 381.24 కోట్లు సెటిల్ చేశామన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌తో సుందరం ఫైనాన్స్ భాగస్వామ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ బీమా సంస్థల్లో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సుందరం ఫైనాన్స్‌తో ఎంఒయు చేసుకుంది. ఈ సందర్భంగా నగరంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ విభా పదాల్కర్, సుందరం ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ లోచన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా, సుందరం ఫైనాన్స్ వినియోగదారులకు వాణిజ్య వాహనాలు, కార్లు, ట్రాక్టర్‌లతో సహా వివిధ రుణ విభాగాలలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ బీమా ప్లాన్‌లను హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అందిస్తుందన్నారు. 1954లో స్థాపించబడిన సుందరం ఫైనాన్స్ అనేది లిస్టెడ్, నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ విస్తృత శ్రేణి ఆర్థిక సేవలు, ఉత్పత్తులను అందించడానికి ప్రసిద్ధి చెందిందన్నారు. కంపెనీ బలమైన అసెట్ బేస్, అగ్రస్థాయి క్రెడిట్ రేటింగ్‌లు, పటిష్ఠ విలువలకు పేరు పొందిందని, కంపెనీ భారతదేశం అంతటా 700 బ్రాంచీల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉందన్నారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ ఇన్సూరెన్స్ ప్లాన్ అనేది రుణగ్రహీతకు కీలకమైన ఆర్థిక రక్షణ అన్నారు. రుణ గ్రహీత బాధ్యతలు కుటుంబంపై భారంగా మారకుండా ఈ ఉత్పాదన నిర్ధారిస్తుందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.